
మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## సత్ప్రవర్తనతో సమాజంలో పేరు : ఎస్పీ



సూచనలు చేస్తున్న ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** నేర ప్రవృత్తి గల వారు సత్ప్రవర్తనతో సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పోలీసు కళ్యాణ మండపంలో సంగారెడ్డి సబ్ డివిజన్‌కు చెందిన నేర ప్రవృత్తి గల 120 మంది హిస్టరీ షీటర్లతో ఎస్పీ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగాఎలాంటి నేరాలకు పాల్ప డకుండా సత్ప్రవర్తనతో మెలుగుతున్నం దుకు అభినందనలు వ్యక్తం చేస్తూ గతంలో చేసిన పొరపాట్లను పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచిస్తూ వారి హిస్టరీ సీట్లను క్లోస్ చేస్తున్నట్లు ప్రకటించారు. సంగారెడ్డి డిఎస్‌పి రవీం ద్రారెడ్డి, సంగారెడ్డ పట్టణ సిఐ శ్రీధర్‌రెడ్డి, రూరల్ సిఐ శివలింగం, సంగారెడ్డి సబ్ డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన సంగారెడ్డిలోని కల్లు దుకాణంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి సిఐ శ్రీధర్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డిలోని నటరాజ్ సినిమా థియేటర్‌లో పోతరాజు రాజు (40) టికెట్ కౌంటర్ వద్ద, సినిమా పోస్టర్లు వేసే పనులు చేస్తూ అద్దె ఇంట్లో ఒంటరిగా నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం 7గంటల ప్రాంతంలో రాజు కల్లు కంపౌండ్‌లో మృత్యువాత పడి ఉన్నట్లు థియేటర్ నిర్వాహకులు నాగరాజు రాజు కుటుంబ సభ్యులకు చెప్పారన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని రాజును పరిశీలించగా రక్తం మడుగులో పడి ఉన్న రాజు తలకు, చేతులకు, కాళ్లకు తీవ్రంగా రక్తగాయాలు ఉన్నట్లు గుర్తించారన్నారు. సంఘటన స్థలాన్ని డిఎస్‌పి బి రవీందర్‌రెడ్డి సందర్శించి పరిస్థితిని పరిశీలించారన్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో పరిసరాలను పరిశీలించామన్నారు. మృతుడి సోదరుడు ఆటో డ్రైవర్ పోతరాజు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీధర్‌రెడ్డి వివరించారు.



సీల్డు టెండర్లు తెరుస్తున్న అధికారుల దృశ్యం

## టెండర్లతో ఏడుపాయలకు రూ.12.85లక్షలు

### -సీలు టెండర్లు తెరిచిన అధికారులు

**పాపన్నపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:** మాఘ అమావాస్య, శివరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి (దేవాదాయ ధర్మాదాయ శాఖ)కు శుక్రవారం నిర్వహించిన వేలం పాటలో దేవాలయానికి12లక్షల 85వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారవు, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు తెలిపారు. శుక్రవారం ఆలయ ఆవరణలో నిర్వహించిన వేలం, సీల్ టెండర్‌లలో ఆయా ప్రాంతాలకు చెందిన వ్యాపారులు పాల్గొని వేలంలో పాల్గొన్నారు. మాఘ అమావాస్య, మహాశివరాత్రి పర్వదినాలలో ఆలయానికి చేరుకునే భక్తుల వినోద ప్రదర్శన శాల ఏర్పాటును మెదక్ పట్టణానికి చెందిన ముజీబ్ 9లక్షల 10వేల రూపాయలకు వేలం పాడారు. కొబ్బరికాయలను ప్రోగు చేసుకునే హక్కును నాగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన తలారి రాంచందర్ 3లక్షల 75వేలకు దక్కించుకున్నట్లు వివరించారు. షామియానాల ఏర్పాటు కోసం 3 లక్షల75 వేల రూపాయలకు యూసుఫ్‌పేటకు చెందిన సాయిబాబా సీలు టెండర్ వేసి టెండర్‌ను దక్కించుకున్నట్లు, చలువ పందిళ్ల ఏర్పాటును మెదక్ పట్టణానికి చెందిన భవాని బొంబు దుకాణం యజమాని సంగయ్య 2లక్షల 80వేల రూపాయలకు, విద్యుత్ దీపాల అలంకరణను సదాశివపేటకు చెందిన అనంద్ సౌండ్ నిర్వాహకులు రత్నం 2లక్షల 42వేలకు కోడ్ చేసి టెండర్లు దక్కించుకున్నారన్నారు. టెండర్‌ల ద్వారా 12లక్షల 85వేల రూపాయలు సమకూరగా పనుల నిర్వాహణకు 8లక్షల 97వేల రూపాయలు వ్యయం కానున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వెంకటేశం, చక్రపాణి, మనోహర్, మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, పెంటయ్య, బాగారెడ్డి, యాదయ్య, సాయిలు, సిద్దయ్య, మాణెమ్మ, కిషన్‌లత పాటు ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ శర్మ, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మీ నారాయణ, మహేశ్, నరేష్, రవి, బ్రహ్మాచారి, ఆయా ప్రాంతాల వ్యాపారులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డాను కలిసిన జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి



బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డాతో జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్30 ప్రభాతవార్త:**
బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ. నడ్డాను శుక్రవారం ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మెదక్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి నందారెడ్డి కలిశారు. మెదక్ జిల్లాలో పార్టీ పరిస్థితిపై ఆరా తీసినట్లు నందారెడ్డి తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. పార్టీలో యువతకు పెద్దపీట వేస్తున్నామని, యువతను పార్టీలో చేరేలా ప్రోత్సహించినట్లు ఆయన తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని పార్టీ తప్పకుండా గుర్తింస్తుందని నడ్డా భరోసా ఇచ్చినట్లు తెలిపారు. నడ్డాను కలవడం ఎంతో సంతోషంగా ఉందని, ఆయన ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తానన్నారు.

### బోధన్ అసెంబ్లీ పాలక్‌గా నందారెడ్డి నియామకం

బీజేపీ మెదక్ జిల్లా అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న నందారెడ్డిని రాష్ట్ర పార్టీ బోధన్ అసెంబ్లీ పాలక్‌గా నియమించింది. ఈ సందర్భంగా నందారెడ్డి మాట్లాడుతూ బోధన్ నియోజకవర్గంలో పార్టీ, పార్టీ అనుబంధ సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనకిచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిలతో పాటు రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అప్పుల బాధలు తాళలేక వ్యక్తి ఆత్మహత్య



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

**కొల్చారం, డిసెంబర్30 ప్రభాతవార్త:**
అప్పుల బాధలు తాళలేక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కొల్చారం ఏఎస్ఐ తారాసింగ్ తెలిపిన వివరాల ప్రకారం కొంగోడ్ గ్రామానికి చెందిన మేకల సుధాకర్ వ్యవసాయం, కూలీ నాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. ఈ క్రమంలో అప్పులు అధికం కావడంతో మనస్తాపానికి గురై శుక్రవారం ఉదయం ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుని భార్య అన్నాపూర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తారాసింగ్ తెలిపారు. మృతుని భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు అఖిల, సృజనలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని స్థానిక సర్పంచి కుకునూరి మంజుల పరామర్శించి ఓదార్చారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### మైనార్టీ బాలికల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

**గజ్వేల్, డిసెంబర్ 30 (ప్రభాతవార్త):**
మైనారిటీ బాలికల పాఠశాలలో 2023-24 సంవత్సరానికి అడ్మిషన్లు 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని మైనార్టీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి తెలిపారు. జనవరి 2వ తేదీ నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా 6,7,8 తరగతుల్లో ముస్లీం విద్యార్థులకు పరిమిత సంఖ్యలో సీట్లు కలవని, ఆసక్తిగల విద్యార్థులు తల్లిదండ్రులతో వచ్చి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ముస్లీం మైనార్టీ విద్యార్థులకు అరబ్బీ తరగతులు, నమాజు రూమ్, ఆకర్షణీయమైన తరగతి గదులు, ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియంలో బోధన, భోజనం, హాస్టల్ వసతులు కలవని తెలిపారు. ఉచితంగా పుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫాం, విద్యార్థులకు కావాల్సిన కాస్మోటిక్ కిట్‌లు, ఆటమైధానం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన కలవన్నారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం ఇవ్వబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## భూమిని సారవంతం చేయడంలో
# సేంద్రియ ఎరువులే ప్రధానం

### వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/చిన్నకోడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** ప్రపంచమంతా భూసార సంరక్షణ, టెర్రరిజం నిర్మూలన, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తుంటే దేశాన్ని పాలిస్తున్న కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర, కర్ణాటక రా ష్ట్రాల మధ్య మతం, కులం చిచ్చుపెట్టి కొట్టుకునే ప్రయత్నం చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సిద్దిపేట మల్టీ పర్పస్ హైస్కూల్‌లో బాల వికాస ఆధ్వర్యంలో మూడు రోజుల జరిగే సేంద్రీయ రైతుల మెగా మార్కెట్ అర్గానిక్ మేళాను రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌లతో కలిసి శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. దేశంలో జనాభా అవసరాలకు సరిపోవు అహార ధాన్యాలను ఉత్పత్తి చేసే లక్ష్యంతో రసాయనిక ఎరువులు అధునిక వంగడాలను ప్రవేశపెట్టారని..కానీ వాటిని వాడే విధానంపై రైతులకు అవగాహన కల్పించడంలో దేశాన్ని పాలిస్తున్న బిజెపి పాలకులు విఫలమయ్యారని తెలిపారు. మందుల వినియోగం మోతాదు మించడంతో ప్రపంచ వ్యాప్తంగా మరో 50, 60 రకాల పంటలు మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు.భౌసార పరీక్షలు జరిపి అవసరమైన మందులను వాడుతూ సేంద్రీయ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలన్నారు. భూమిని సారవంతం చేయడంలో సేంద్రీయ ఎరువులు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు.పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, అత్మకమిటి చైర్మన్ ప్రభాకర్‌వర్మ, వ్యవసాయ అధికారులు, బాలవికాస ప్రతినిధులు పాల్గొన్నారు.



చంద్లాపూర్‌లో ఆయిల్ ఫామ్ నర్సరీని పరిశీలిస్తున్న మంత్రులు నిరంజన్‌రెడ్డి, హరీష్‌రావు

### చిన్నకోడూరులో..

ఆయిల్‌ఫామ్ అదాయం జీతం లెక్క ప్రతినెలా వస్తుందని జిల్లాలో అయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు వచ్చి వ్యవసాయ సాగులో రైతులు మార్పులు సాధించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావులు అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని చంద్లా పూర్‌లో శుక్రవారం అయిల్ ఫామ్ నర్సరీని క్షేత్ర స్థాయిలో మంత్రులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేటా 24 సార్లు పంట చేతికొస్తుందని.. భవిష్యత్ ఉన్న పంట అయిల్ ఫామ్ పంట అన్నారు. జిల్లాలో 10 వేల ఎకరాలకు సంబంధించిన అయిల్ ఫామ్ మొక్కలు సిద్దంగా ఉన్నాయన్నారు. అయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారులను అదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్టు

### -జల్సాల కోసమే ఇద్దరి దారుణ హత్య : జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఇటీవల జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో సంచలనం లేపిన మహిళ హత్య కేసులో జిల్లా పోలీసులు శుక్రవారం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. జల్సాలకు అలవాటైన యువకుడు ఈజీ మనీ కోసమే ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ హత్యలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె హత్య కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మెదక్ పట్టణంలోని పిట్లంబేస్‌లో పందికొక్కుల సుజాత భర్త వెంకటేష్‌తో కలిసి నివాసం ఉంటున్నారు. ఉదయం మార్కెట్‌లో కూరగాయలు విక్రయించి 10 గంటల సమయంలో ఇంటికి వచ్చి వంట చేస్తుంది. ఇది గమనించిన పట్టణానికి చెందిన యువకుడు వజ్రబోయిన కౌశిక్ 10 గంటల తరువాత సుజాత ఒంటరిగా ఉంటుందని గమనించాడు. దీంతో ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలపై కన్నేసిన యువకుడు ఈ నెల 24న రోజూ లాగే ఇంటికి వచ్చిన సుజాత ఇంట్లోకి చొరబడి ముందు కత్తితో దాడి చేసి తరువాత చీరతో ఆమె గొంతు నొక్కి హత్య చేశాడు. ఆమె మరణించిందని నిర్ధారించుకున్న యువకుడు పుస్తెల తాడు, కమ్మలు తీసుకొని పరారయ్యాడు. ఈ హత్య కేసును పలు కోణాల్లో దర్యాప్తు చేసిన పోలీసులు ఇంటి ప్రక్కన ఉన్న స్వర్ణకారుడు కౌశిక్‌ను అనుమానించి విచారణ చేయగా సుజాతను తానే హత్య చేసినట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. ఈ కేసు విచారణలో పోలీసులకు గతంలో చేసిన హత్యోదంతాలు వెలుగులోకి వచ్చాయన్నారు. 2017 ఫిబ్రవరిలో ఇదే తరహాలో పట్టణానికి చెందిన వృద్ధురాలు సగునారం సుశీలను హత్య చేసి ఆమె వద్ద పుస్తెల తాడును దోచుకెళ్లడం, అలాగే లక్ష్మీ అనే మరో మహిళలపై దాడి చేసి ఆమె మృతి చెందినట్లు భావించి బంగారు నగలు తీసుకెళ్లినట్లు గుర్తించామన్నారు. కానీ ఆ మహిళ బ్రతికే ఉన్నప్పటికీ హత్యా యత్నం చేసిన వ్యక్తిని గుర్తించలేదు. గతంలో జరిగిన ఈ రెండు నేరాలు సుజాత హత్య కేసు విచారణలో వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. నిందితుడి నుండి 10 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడు కౌశిక్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ సైదులు, సీఐ మధు, గోపీనాథ్, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు



పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన, బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ అయ్యప్ప భక్తులు

## బైరి నరేష్‌పై పిడి యాక్టు కేసు నమోదు చేయాలి

### జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాజేందర్ డిమాండ్

**కౌడిపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** హిందు దేవి, దేవతల పట్ల అసభ్యకరంగా ప్రసంగించి, అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాకలతో కథలు చెప్పి, అయ్యప్పల మనోభావాలను దెబ్బతీసిన నాస్తిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వరంగల్ జిల్లా వాసి బైరి నరేష్‌పై పిడి యాక్టు కేసు నమోదు చేసి, వెంటనే ఆరెస్టు చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఖాజీపేట రాజేందర్, కౌడిపల్లి మండల అయ్యప్ప స్వాములు డిమాండ్ చేశారు. శుక్ర వారం నాడు వారు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించి, స్థానిక ఎఎస్సై విఠల్‌కు బైరి నరేష్‌పై కేసు నమోదు చేయాలంటు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ ఈ నెల 19 వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కోడగంల్ నియోజక వర్గంలోని రావుల పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డా. బిఆర్ ఆంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్నికి హాజరైన నాస్తిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి నరేష్ హిందూ సమాజంపై అనుచిత వాఖ్యలు చేయడంతోపాటు హరిహర పుత్రుడగు శ్రీ అయ్యప్ప స్వామి పుట్టుకపై నోటితో చెప్పలేని విధంగా అసభ్యకరంగా మాట్లాడి, హిందువుల మనోభావాలను దెబ్బతీసినాడని వారు ఆగ్రహించారు. డా.బిఆర్ ఆంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నట్లు ప్రద్భాలు పల్కుతు, హిందువులను కించపర్చిన బైరి నరేష్‌ను హిందు దేశంలో కఠినంగా శిక్షించాలంటు వారు విజ్ఞప్తి చేశారు. బిజేపి నాయకులు ఆశోక్, అయ్యప్ప స్వాములు మల్లప్ప స్వామి, మహేశ్ స్వామి, సురేందర్ స్వామి, సంగమేశ్వర్ స్వామి, విహెచ్‌పి నాయకులు కుర్మ లక్ష్మణ్ యాదవ్ తదితరలు పాల్గొన్నారు.

# దుబ్బాక ప్రజల చిరకాల వాంచ నేరవేరింది

### ఆర్థిక శాఖ, వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

**దుబ్బాక, డిసెంబర్ 30, ప్రభాత వార్త:** దుబ్బాక ప్రజల చిరకాల వాంచ నేటితో తీరిందని రాష్ట్ర ఆర్థిక శాఖ, వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక మండలంలోని హబ్సీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన 10 వేల మెట్రిక్ టన్నుల గోదామును, దుబ్బాక పట్టణంలో నూతనంగా నిర్మించిన బస్టాండ్‌ను, పోతారం గ్రామంలో రెండు పడకల ఇండ్లను ప్రారంభించడంతో పాటుగా దుబ్బాక నుండి ముస్తాబాద్ వరకు రెండు వరుసల రోడ్డు పనులకు, పోతారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శఖుస్థాపన తెలంగాణ రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్ రావు, సింగిరెడ్డి నింజన్ రెడ్డి, పువ్వాడ అజయ్, ఆర్టిసి ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎంపి కొత్త ప్రభాకర్, ఎమ్మెల్యే రఘునంధన్ రావు, ఎమ్మెల్సిలు బండ ప్రకాష్, ఫారుఖ్ హుస్సైన్, యాదవరెడ్డి, గిడ్డంగుల ఛైర్మన్ సాయి చందు, జడ్పి ఛైర్ పర్సన్ రోజశర్మలు కలసి చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు తెలంగాణలో ఎటు చూసిన కరువు కనిపించేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతే సిఎం కేసిఆర్ పాలనలో ప్రతి గ్రామం గ్రామంలో ప్రతి కుటుంబం సతోషంగా ఉందన్నారు. దుబ్బాక అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. దుబ్బాక ప్రజలు అంటే సిఎం కేసిఆర్‌కి ఎనలేని ప్రేమన్నారు.

దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతున్నామని మెదక్ ఎంపి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రబాకర్ రెడ్డి అన్నారు. కొంత మంది కల్లిబొల్లి మాటలు చెబుతూ పబ్బం గడిపే వారిని నమ్మోద్దన్నారు. మల్లన్నసాగర్ కాలువల పనులు దాదాపు పూర్తి చేశామన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో కోల్పోయిన గులాబీ జెండాను తిరిగి ఎగురవేస్తామన్నారు. చిన్నచిన్న సమస్యలు త్వరలోనే పరిష్కరం చేసుకుందమన్నారు. చెల్లాపూర్, ముస్తాబాద్ వరకు డబుల్ రోడ్డు కల ఇవాళ రూ.13 కోట్లతో ప్రారంభించుకోవాడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతాల రవిందర్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతలజ్యోతికృష్ణ, గ్రామాల సర్పంచులు పెరుగు పద్మపర్వాతాలు, గడిల్ల జనార్ధన్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, రాష్ట్ర నాయకులు భూంపల్లి మనోహర్ రావు, సోలిపేట సతీష్ రెడ్డి ,మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి ఖాలీల్, బక్కి వెంకటయ్య, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



రెండు పడకల ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

## సత్ప్రవర్తనతో మసలుకోండి సమాజంలో పేరు తెచ్చుకోండి

### -పాత నేరస్తులతో జిల్లా ఎస్పీ రమణకుమార్

**జహీరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** నేర ప్రవృత్తి గల వారు సత్ప్రవర్తనతో మసులుకుంటూ సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని జిల్లా ఎస్పీ యం రమణకుమార్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో జహీరాబాద్ డివిజన్‌కు చెందిన నేర ప్రవృత్తి గల 112 మంది హిస్టరీ షీటర్లతో ఎస్పీ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలుగుతున్నందుకు అభినందనలు వ్యక్తం చేస్తూ ఎక్కడ నివాసం ఉంటున్నది, ఏం పనులు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారో ఎస్‌పి అడగితెలుసుకున్నారు. గతంలో చేసిన పొరపాట్లను పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచిస్తూ వారి హిస్టరీ సీట్లను క్లోస్ చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్‌పి వి రఘు, జహీరాబాద్ రూరల్ సిఐ నోముల వెంకటేశ్, సబ్ డివిజన్ ఎస్ఐలు వినయ్‌కుమార్, ఏడుకొండలు, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాత నేరస్తులకు సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ యం రమణకుమార్ దృశ్యం

# బిఆర్ఎస్, బిజెపి నేతల మధ్య పరస్పర నినాదాలు

**దుబ్బాక , డిసెంబర్ 30, ప్రభాత వార్త:** దుబ్బాక మండలం పరిధిలోని హబ్సీపూర్ గ్రామంలో ధాన్యం గోదాముతో పాటుగా దుబ్బాక పట్టణంలో నూతన హంగులతో నిర్మించిన బస్టాండ్‌ని తెలంగాణ మంత్రులు హరీష్ రావు, సింగిరెడ్డి నింజన్ రెడ్డి, పువ్వాడ అజయ్, ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎంపి కొత్త ప్రభాకర్, ఎమ్మెల్యే రఘునంధన్ రావు, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, ఫారుఖ్ హుస్సైన్, యాదవరెడ్డి, గిడ్డంగుల ఛైర్మన్ సాయి చందు, జడ్పి ఛైర్ పర్సన్ రోజశర్మలు కలసి ప్రారంభించే క్రమంలో బిజెపి కార్యకర్తలు రఘునంధన్‌రావు నాయకత్వం వర్ధిలాలి అంటు నినాదాలు చేశారు. దింతో అక్కడే ఉన్నా బిఆర్ఎస్ నాయకులు కూడా హరీష్ రావు, ఎంపి ప్రభాకర్ రెడ్డి నాయకత్వం వర్ధిలాలి, జై తెలంగాణ, జై టిఆర్ఎస్ అంటు నినాదాలు చేశారు. పోటా పోటిగా నినాధాలు చెయ్యడంతో పరిస్థితి ఒక్కసారిగి వెడెక్కింది. ఇరు వర్గాల మధ్య స్వల్పంగా తోపులాట జరిగింది. సిపి శ్వేత ఆధ్వర్యంలో పోలీస్ బలగాలు ఇరువర్గాలను అక్కడి నుండి పంపించారు.



ఇరు వర్గాలను చెదరగొడుతున్న పోలీసులు


ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న జడ్పీ సీఈవో

## ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

**జడ్పీ సీఈవో శైలేష్ కుమార్**

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం ప్లాస్టిక్ రహితంగా అభివృద్ధి చెందాలని జడ్పీ సీఈవో శైలెష్‌కుమార్ అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట పట్టణంలో ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి 2020-21 సంవత్సరపు వార్షిక తనిఖీలను చేపట్టి పలు రికార్డులను పరిశిలించారు. దుకాణ యజమానులు ప్రభుత్వం నిషేదించిన ప్లాస్టిక్ కవర్లను వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే భాద్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. పల్లె ప్రకృతి వనం, నర్సరీలలోని మొక్కలను సంరక్షించాలన్నారు. వైకుంఠదామాల వినియోగంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు నిత్యం గ్రామాలకు వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను తిర్చాలని, విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పీ పర్యవేక్షకులు మానయ్య,రూపేష్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎంపీవో గిరిధర్‌రెడ్డి, సూపరిండెంట్ అశోక్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## రైతులకు పంట రుణాలపై అవగాహన


మాట్లాడుతున్న డీసీసీబీ మేనేజర్ ప్రణీత్‌నాయక్

**రామాయంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** డీసీసీబీ ఆధ్వర్యంలో రైతులకు పంటల రుణాలపై అవగాహన కార్యక్రమంల చేపట్టారు. శుక్రవారం ధర్మారం గ్రామంలో నాబార్డ్ వారి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బ్యాంకు మేనేజర్ ప్రణీత్‌నాయక్ డీసీసీబీ బ్యాంకు నుండి ఫోన్ పే, గూగుల్ పే కూడా కలదని రైతులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా భూమిన అభివృద్ధి చేసుకునేందుకు అన్నిరకాల రుణాలు డీసీసీబీ బ్యాంకులో ఉన్నాయని లోన్‌ల గురించి రైతులకు వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకర్, వైస్ ఎంపిపి స్రవంతి సిద్దరామ్‌రెడ్డి, డీసీసీబీ బ్యాంకు సూపర్‌వైజర్ రాజు, ఎఫ్ఎల్‌సీ మహేష్, కార్యదర్శి దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ...**

రామాయంపేట డీసీసీబీలో శుక్రవారం స్థానిక సహకార సంఘం చైర్మెన్ బాదె చంద్రం, బ్యాంకు మేనేజర్ ప్రణీత్‌నాయక్‌లు 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## బచ్చురాజ్‌పల్లిలో పౌరహక్కుల దినోత్సవం


మాట్లాడుతున్న ఆర్ఐ యూసుఫ్

**నిజాంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యూసుఫ్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల,మాదిగల పట్ల అంటరానితనం, కుల వివక్ష, కులం పేరుతో దూషించిన, అవమానపరిచిన, మహిళలపై అసభ్యంగా మాట్లాడిన, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతిని కొనసాగించిన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆర్ఐ యూసుఫ్ అన్నారు. గ్రామంలో గతంలో ఏవైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఉన్నచో మళ్లీ అలాంటి కేసులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామీణ ప్రజలలో ఎస్సీ కాలనీలో ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి అవగాహన కల్పిస్తుంది అన్నారు. అనంతరం దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రచార ఉద్యమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనరసవ్వ స్వామి, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, అంగన్‌వాడి టీచర్ లక్ష్మీబాయి, రంజిత్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలి

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** హిందూ దేశుళ్లపై అనుచిత వ్యాఖ్యలు నిరసనగా మెదక్‌లో అయ్యప్ప స్వాములు దేవాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. స్వాములు చేపట్టిన నిరసనకు అయ్యప్ప స్వాములు పురం వెంకటనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, పార్థీవనాథ్, ఉప్పల శ్రీను, బెల్లం రమేష్, సతీష్, గుండు రమేష్, అయ్యప్ప దేవాలయ బాధ్యులు వీరు కుమార్, కొండ శ్రీనివాస్, శివకుమార్, ప్రభుకుమార్, చీకటి వెంకన్న, జీవన్‌రావు, బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, భజరంగ్ దళ్ నాయకులు సునీల్, బీఆర్ఎస్ నాయకులు శివరామకృష్ణ, ఏడుపాయల వనదుర్గ డైరెక్టర్ రాగి చక్రపాణి తదితరులు మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా స్వాములు, నేతలు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి జననంపై అనుచిత వాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శినికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 24 గంటల్లో చర్యలు తీసుకోకపోతే బంద్‌లు, రాస్తారోకోలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు, హైందవులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి పనుల ప్రగతి పరిశీలన

**వెల్దుర్తి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మాసాయిపేట మండల పరిధిలోని కొప్పులపల్లిగ్రామంలో ఎంపీపీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ తనిఖీలో భాగంగా పాఠ్య ప్రణాళికలు, టీఎల్ఎం, తరగతి బోధనను పరిశీలించారు. తరగతిలో విద్యా బోధనను ప్రత్యక్షంగా పరిశీలించి సూచనలు అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచి వెంకటలక్ష్మీ బాల్‌రెడ్డితో మాట్లాడుతూ మన ఊరు-మన బడి పనుల ప్రగతిని సమీక్షించి కిచెన్ షెడ్, అదనపు తరగతి గదుల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కృష్ణకాంత్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.


తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డీఈవో రమేష్‌కుమార్

# ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**

రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రేవంత్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 1970 డిసెంబర్ 27 నుండి 30వ తేదీల్లో కేరళ రాష్ట్ర త్రివేండ్రం ప్రాంతంలో 'అధ్యయనం-పోరాటం' నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో 11 మంది సభ్యులతో ఏర్పడి 53 ఏళ్ల విద్యార్థి ఉద్యమం ప్రస్తుతం కోటి మంది సభ్యులతో ఉన్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. 53 సంవత్సరాలు వచ్చినప్పటికీ విద్యార్థుల పక్షాన విద్యార్థి న్యాయం కోసం పోరాటం చేస్తుందన్నారు. చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయిన, నిర్బంధనలు ఎదుర్కొంటూ, ఓర్వలేని వ్యక్తుల దాడులు చేస్తున్నప్పటికీ ఎక్కడా కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని, మాదేహాలు ముక్కలైనా కానీ ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో ముందడుగు వేస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మన తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కాక అనేకకమంది విద్యార్థులు మధ్యలో చదువులు ఆపేస్తున్నారు. ఇకనుండి విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని 53 ఏళ్ల విద్యార్థి ఉద్యమ స్పూర్తితో తరిమి కొట్టే దాకా పోరాడుతామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాజు, సహాయ కార్యదర్శి మనికంథ్, నాయకలు సాయికిరణ్, ప్రణయ్, కళాశాల కమిటీ సభ్యులు తేజ్, అరుణ్, రాజు, భానుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## మృతుడు రాకేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం

**-రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**

**కొల్చారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** విహారయాత్రకు వెళ్లి కర్ణాకటలోని బళ్లారిలో ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందిన కొల్చారం మండలం అప్పాజిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి పిచ్చకుంట్ల రాకేష్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పిచ్చకుంట్ల రాకేష్ ఈ నెల 23న వెళ్లి విహారయాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. శుక్రవారం మృతి చెందిన రాకేష్ తల్లిదండ్రులు అనసూయ, ఆగమయ్యలతో పాటు కుటుంబ సభ్యులను సునీతాలక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుడు రాకేష్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచి చలం ఝాన్సీ యాదగిరి, నరేందర్‌రెడ్డి, గడ్డమీది నర్సింలు, ఏడుపాయల డైరెక్టర్ యాదాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొల్చారం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్ హరికృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచి కన్నారం రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రజలకు బీపీ, షుగర్, మోకాళ్ల నొప్పులు, ఎర్నియా తదితర పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన 145 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 25 మందిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని సూరారం మల్లారెడ్డి హాస్పిటల్‌కు రెఫర్ చేసినట్లు డాక్టర్ హరికృష్ణ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి కన్నారం రమేష్, మల్లారెడ్డి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మహిళ కమిషన్ చైర్‌పర్సన్


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీతారెడ్డి

**కౌడిపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందిన కౌడిపల్లి గ్రామ నివాసి చిన్నంగారి దుర్గయ్య యాదవ్ కుటుంబాన్ని శుక్రవారం రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. దుర్గయ్య యాదవ్ భార్య ఎల్లవ్వను ఓదార్చి, రోడ్డు ప్రమాదంపై ఆరా తీసింది. పార్టీలో కార్యకర్తగా తన వంతు కృషి చేసిన వ్యక్తి మన మధ్యలో లేకపోవడం చాల బాధకరమైన విషయమని ఆమె తెలిపారు. అనంతరం తన వంతు సహాయంగా బాధిత కుటుంబాన్నికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఈమె వెంటన బిఆర్ఎస్ సినియర్ నేత చిలుముల దుర్గారెడ్డి, మహిళ నాయకురాలు మట్ట నీరజ బుచ్చిరెడ్డి కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## బెల్టు షాపులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు నీరుడి వీరస్వామి**

**పటాన్‌చెరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

అందూరులో బెల్టు షాపుతలో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాల మహనాడు జిల్లా అధ్యక్షులు నీరుడి వీరస్వామి తెలిపారు. శుక్రవారం పటాన్‌చెరు లోని ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ సీతారామరెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. బెల్ట్ షాపుల వల్ల యువకులు ఆర్థికంగా ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్నారని, కుటుంబాల్లో ప్రతిరోజు గొడవలు జరుగుతున్నాయని, సమస్యలను గుర్తించి షాపులను తొలగించాలని ఎస్ఐకి ఇచ్చిన వినతిపత్రంలో ఆయర కోరారు.

## బైరి నరేష్‌పై పిడి ఆక్ట్ నమోదు చేయాలి

**గజ్వేల్, డిసెంబర్ 30 (ప్రభాతవార్త):** హిందూ దేవతల చరిత్రపై అసభ్యంగా మాట్లాడిన బైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం గజ్వేల్ పట్టణంలో హైందవ సోదరులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం నుండి పాదయాత్రగా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకొని బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టడంతో విషయం తెలుసుకున్న స్థానిక సీఐ వీరప్రసాద్ హైందవ సోదరులను అక్కడి నుండి తరలించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయ పూజారి నందు పంతులు, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్యగురుస్వామి, అయ్యప్పస్వాములు ఎర్రం శ్రీనివాస్, బొగ్గుల సురేష్, వాసవి సేవాసమితి సభ్యులు అయిత సత్యనారాయణలు మాట్లాడుతూ అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పిడి ఆక్ట్ నమోదు చేయాలన్నారు. హిందూ దేవుళ్ళను కించపర్చడం మంచిపద్దతి కాదన్నారు. హిందువుల మనోభావాలను కించపర్చిన బైరి నరేష్‌ను పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని లేనిపక్షంలో అరెస్ట్ చేసేంత వరకు నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. అనంతరం బైరి నరేష్‌పై కేసు నమోదు చేయాలని సీఐ వీరప్రసాద్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, హైందవ సోదరులు, వివిధ పార్టీల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


సీఐకి ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న హైందవ సోదరులు


మండల వైద్యాదికారి శ్రావణికి విడ్కోలు తెలుపుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి

## మండల వైద్యాధికారికి విడ్కోలు

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 30,ప్రభాతవార్త:** పట్టణంలోని మండల ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రావణికి శుక్రవారం ఎంపీపీ భాగ్యలక్ష్మీ రెడ్డి ఘనంగా విడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ భాగ్యనగరంలో నివాసం ఉండే తనకు ఆగస్టు 2018వ సంవత్సరంలో మెదక్ జిల్లా చిన్నశంకరంపేట ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారిగా ఉద్యోగంలో చేరానని తెలిపారు. తన భర్త కూడ సహయ సహకారాలు అందించారని, ప్రత్యేకంగా ఉద్యోగానికి వెళ్లినప్పుడు కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని, వారి సహయ సహకారాలతో ముందుకు సాగుతున్నానని అన్నారు. రెండు సంవత్సరాలపాటు పీజీవిద్యను అభ్యసించడానికి వెళ్తున్నానని, ఉన్నత విద్యను అభ్యసించాకా ప్రజలకు సేవే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి గొప్ప అవకాశం వచ్చిందన్నారు. కరోనా విపత్కర సమయంలో వైద్యురాలు శ్రావణి ఉన్నతమైన సేవలను ప్రజలకు అందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ వైద్యురాలిగాఎంపికయ్యారు. వైద్య సిబ్బంది సహాయ సహకారాలు అందించారని, వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి సేవచేయాలని తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్ రావు, భారాస మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి, నాయకులు గోపాల్‌రెడ్డి, స్వామి, నరేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడితో అభివృద్ధి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మనఊరు - మనబడి ద్వారా ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించేవిధంగా చర్యలు చేపట్టింది. మండల పరిధి గజగట్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పాఠశాల పేరు, ఊరు ఏర్పాటు చేసిన బోర్డు అటు విద్యార్థులను గ్రామస్తులను ఆకట్టుకుంది. సర్పంచి మీనా ప్రత్యేక చొరవ తిసుకొని విద్యార్థులకు సౌకర్య వంతంగా ఉండేలా చేతులు గిన్నెలను శుద్ధి చేసుకోవడానికి కుళాయిలను ఏర్పాటు చేయించారు. నీటిని నిలువ ఉంచడానికి అండర్ గ్రౌండ్ నిటిట్యాంకును నిర్మించారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి పాఠశాలకు వెళ్లేలా చర్యలు తిసుకుంటున్నామని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన చదువులను అందిస్తుందన్నారు.

## మొక్కలను సంరక్షిస్తున్న గ్రామ పంచాయతీ

**కౌడిపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** జాతీయ రహదారి ఎన్‌హెచ్ 44కు అనుసంధానంగా గండిమైసమ్మ నుండి రామయాంపేటవరకు 765డి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా గతంలో రోడ్డుకు ఇరుపక్కల ఉన్న పెద్ద పెద్ద వృక్షాలను తొలగించినందున బాటసారులకు నీడ ఇచ్చి, సేద తీర్చుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొక్కలను కౌడిపల్లి పంచాయతీ పరిధిలో జాతీయ రోడ్డు ఇరుప్రక్కల ఉన్న మొక్కలను ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టిసున్నారు. శుక్రవారం నాడు కౌడిపల్లి పంచాయతీ పరదిలో గల జాతీయ రహదారిపై ఉన్న మొక్కలకు సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి ఆదేశానుసారం పంచాయతీ టాక్టర్‌కు ట్యాంకర్‌ను అద్దెగా తీసుకోని నీళ్లు పట్టిసున్నట్లు గ్రామ పారిశుద్ధ కార్మికులు తెలిపారు. వచ్చే వేసవి కాలం దృష్ట్య ఎండ వేడిమికి మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు నీళ్ళు పోయిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామ కారోబార్ యేల్లం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.



మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టిస్తున్న గ్రామ పారిశుధ్య కార్మికులు


మృతి చెందిన ఆవు

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**పాపన్నపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో ఆవు మృత్యువాత పడ్డ సంఘటన మండల పరిధిలోని మల్లంపేటలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కుమ్మరి మొగులయ్య పాడి పశువులను సాకుతూ, వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఉదయం పాడి పశువులను మేతకోసం గ్రామ శివారులోగల వ్యవసాయ క్షేత్రం వైపు తోలుకుని పోతుండగా వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రిక వద్ద కంచె లేకపోవడంతో ఆవుకు కరెంటు షాక్ తగిలిం దని బాధితుడు వాపోయాడు. రూ.50వేల విలువగల ఆవు మృతి చెందినట్లు, విద్యుత్ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## కాళ్లకల్‌లో ట్రాక్టర్‌లో గడ్డి దగ్ధం

**మనోహరాబాద్, డిసెంబర్30, ప్రభాతవార్త:** ట్రాక్టర్ ట్రాలీలో తీసుకొస్తున్న గడ్డి మోపులు దగ్ధమైన సంఘటన మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో శుక్రవారం జరిగింది. పొలం నుండి గడ్డి మోపులను తీసుకొస్తుండగా ప్రమాదవశాత్తు గడ్డి మోపులకు కరెంటు వైర్లు తాకాయి. దీంతో మంటలు అంటుకొని గడ్డితో పాటు ట్రాక్టర్ ట్రాలీ దగ్ధమైంది. డ్రైవర్ యాదగిరికి గాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.


బైరి నరేష్‌పై ఫిర్యాదు చేస్తున్న అయ్యప్పస్వాములు

**అయ్యప్పపై అనుచిత వ్యాఖ్యలు చేసిన**

## బైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలి

**పాపన్నపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:** లోక రక్షకుడు అయ్యప్పపై అనుచిత వాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అయ్యప్పస్వాములు శుక్రవారం పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో జరిగిన ఓ సమావేశంలో బైరి నరేష్ అయ్యప్ప జననంపై అనుచిత వాఖ్యలు చేయడంతో ఆగ్రహించిన అయ్యప్పస్వాములు మండల కేంద్రమైన పాపన్నపేటలో భారీ ర్యాలీ నిర్వహించి పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశారు. అయ్యప్పస్వామి జననంపై బైరి నరేష్ అనుచిత వాఖ్యలు చేయడంతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. బైరి నరేష్‌పై రానున్న 24 గంటలో చర్యలు తీసుకోకుంటే రాస్తారోకోలు, బంద్‌లు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గురుస్వామి సంగయ్య స్వామి, శేషషయనారెడ్డి స్వామి, కిష్టయ్యస్వామి, రాంచెందర్ స్వామి, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రామాయంపేటలో అయ్యప్ప మాలాధారుల భారీ ర్యాలీ...**


బైరి నరేష్‌పై అరెస్టు చేయాలని సీఐకి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

అయ్యప్పస్వామిపై, హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాస్థిక సంఘం నాయకుడు బైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ రామాయంపేటలో అయ్యప్ప మాలాధారులు, హనుమాన్ మాలాధారులు, హిందూ సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానంద విగ్రహం నుండి మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విహెచ్‌పి నేతలు పైడి కాశీనాథ్, డాక్టర్ బిక్షపతి, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, అయ్యప్ప మాలా ధారులు, హనుమాన్ మాలాధారులు, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**మనోహరాబాద్‌లో...**


ర్యాలీ నిర్వహిస్తున్న అయ్యప్ప మాలాధారణ స్వాములు

**మనోహరాబాద్, డిసెంబర్30, ప్రభాతవార్త:** హిందూ మనోభావాలకు వ్యతిరేకంగా మాట్లాడిన బైరి నరేష్‌ను ప్రభుత్వం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అయ్యప్ప మాలాధారణ గురుస్వామి జగ్గ ప్రభాకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తూప్రాన్, మనోహరాబాద్ మండల కేంద్రాలలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణ స్వాములు ర్యాలీ నిర్వహించారు. హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రంగయ్యాపల్లి సర్పంచి నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు పోటోళ్ల వెంకటేశంగౌడ్, ర్యాకల కృష్ణాగౌడ్, బీజేపీ నాయకులు కుమ్మరి కృష్ణ, అయ్యప్ప మాలాధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**


ర్యాలీ నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

**వెల్దుర్తి, డిసెంబర్30 ప్రభాతవార్త:** హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా బైరి నరేష్ వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం వెల్దుర్తిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అయ్యప్పస్వాములు నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ సురేష్‌కుమార్‌కు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులు, అయ్యప్ప స్వాముల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటేష్ గురుస్వామి, తలారి మల్లేశం, ఆగం రవీందర్ గౌడ్ గురుస్వామి, నరేందర్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 30,ప్రభాతవార్త:** హిందు ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాస్తిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌ను కఠినంగా శిక్షించాలని భాజాపా మండల అధ్యక్షుడు రాజు, మండల అయ్యప్ప స్వాములు డిమాండ్ చేశారు. అయ్యప్ప స్వాముల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చిన్నశంకరంపేట మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అతని పై చర్యలు చేపట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా హిందువులం ఏకమై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్‌కు ఫిర్యాదు పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గంగా నరెందర్, శివప్రసాద్, శ్రీనివాస్, నాగరాజ్, స్వామి, సాయి, ఎల్లం,సందిప్, వెంకట్, నాయకులు మధు, ఆకుల రాజు, మెడి స్వామి, కుమ్మరి మహేష్, శ్రీమన్, శేఖర్‌గౌడ్, విద్యాధర్ తదితరులు పాల్గోన్నారు.


చిన్నశంకరంపేటలో మెదక్-చేగుంట రహదారిపై ధర్నా చేస్తున్న బిజెపి మండల అధ్యక్షుడు రాజు, అయ్యప్ప స్వాములు



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న చైర్మన్ చింతా ప్రభాకర్

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

**సదాశివపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

సదాశివపేట పట్టణంలోని ఐబిలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో పట్టణంతో పాటు మండలానికి 49మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ 49లక్షల 5వేల 684రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గతంలో చేయని విధంగా పేదవారికి లేనివారికి ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి ఆడపిల్లకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఒక మేన మామ లాగా ఆర్థికంగా ఆదుకునే సిఎం ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఏ ప్రభుత్వం చేయలేని విధంగా తెలంగాణ ప్రభుత్వమే చేస్తుందన్నారు. బాధితుల తరపున ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, తహసీల్దార్ మనోహర్ చక్ర వర్తి, అమరేందర్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, చీలమల్లన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునిగే నవీన్, మాజీ ఏఎంసి చైర్మన్ గడీల సుధీర్‌రెడ్డి, ఎంపిటిసిలు పెద్దగొల్ల సత్యనారాయణ, సునిత సుధాకర్, అల్లం లలిత సంతోష్‌గౌడ్, అహ్మద్, కౌన్సిలర్లు మోభిన్, విద్యాసాగర్‌రెడ్డి, సాతాని శ్రీశైలం, ప్రకాష్, సర్పంచులు లక్ష్మారెడ్డి, అశోక్, ఆరిఫోద్దిన్, సిద్దన్న, ఏసన్న, శ్రీహరి, సంగమేశ్వర్, కుమార్, నాయకులు యాదగౌడ్, మాణిక్యం, గోపాల్‌రెడ్డి, శంభు ప్రసాద్, చోటుమియా, కుమార్‌గౌడ్, ప్రేమ్, జున్ను, కలింపటేల్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన సంవత్సర క్యాలండర్లు ఆవిష్కరణ



పాఠశాలలో నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ దృశ్యం

**సదాశివపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** పట్టణంలోని శాంతినికేతన్ విద్యాయలం యొక్క నూతన సంవత్సర క్యాలండర్‌ను రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వ మతాల క్యాలండర్ ప్రింట్ చేసిన పాఠశాల కరస్పాండెంట్ మాలిపటేల్ ప్రభును వారు అభినందించారు. ముందుగా సంగారెడ్డి జిల్లా ప్రజలందరికి అడ్వాన్స్ హ్యాపి న్యూ ఇయర్ తెలిపారు. పాత విషయాలు మరిచిపోయి కొత్త సంవత్సరంలో కొత్త జీవితానికి కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్ళి ప్రతి ఒక్కరు అభివృద్ది చెందాలని అన్నారు. 2023 సంవత్సరంలో జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కొరుకుంటున్నానన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మాలిపటేల్ ప్రభు మాట్లాడుతూ మా విజ్ఞప్తి మేరకు చింతా ప్రభాకర్ విలువైన సమయాన్ని ఇచ్చి క్యాలండర్ ఆవిష్కరణకు సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల పోషకులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పట్టణ ప్రజలకు ముందుగా ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. పట్టణ అధ్యక్షులు చీలమల్లన్న, కౌన్సిలర్లు శ్రీశైలం, గుండురవి, సర్ధార్ అర్జున్‌గౌడ్, జహంగీర్ పాల్గొన్నారు.

### భూలింక్ క్యాలండర్ ఆవిష్కరణ

**సదాశివపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** డిజిటల్ ల్యాండ్ సర్వే, రియల్ ఎస్టేట్ సేవలను అందించే భైలింక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన 2023 సంవత్సర క్యాలండర్‌ను బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, చేనేత అభివృద్ది సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి భూలింక్ మేనేజింగ్ డైరెక్టర్ వాణి ఆనంద్, మెనేజింగ్ పార్టనర్ బాలయ్య, రిటైర్డ్ ఏడి, డైరెక్టర్ ఎస్.ముతలిబ్, మేనేజర్ యంఏ ఖరీం, భూలింక్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను సన్మానించిన రేషన్ డీలర్లు



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

**నాగల్‌గిద్ద, డిసెంబరు 30, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డిని మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. నారాయణఖేడ్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో డీలర్లు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు సంగిశెట్టి, ఉపాధ్యక్షులు కుశాల్‌రావు, ప్రధాన కార్యదర్శి బాబు, సభ్యులు శరణప్ప, ఏసప్ప, ప్రకాశ్, మల్లికార్జున్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

### టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ దశరథ్

**మునిపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** శుక్రవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంకోల్‌లో టిపిటిఎఫ్-2023 క్యాలెండర్‌ను మండల ఎంఈఓ దశరథ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శ అశోక్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, మండల మహిళా ఉపాధ్యక్షులు సంతోషమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిన ఎలక్ట్రోస్టీల్ క్యాస్టింగ్

డక్టైల్‌ఐరన్‌అండ్ ఫిట్టింగ్స్ ఉత్పత్తితో భారతదేశంలో అగ్రగామిగా ఉన్న ఎలక్ట్రోస్టీల్ క్యాస్టింగ్ లిమిటెడ్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద ఒక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం గురించి శ్రీకాళహస్తి వర్క్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి ఎలక్ట్రోస్టీల్‌లో సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు.

### తిరిగివచ్చిన సోచ్ రెడ్‌డాట్ సేవలు

అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న రెడ్‌డాట్ సేల్‌తో ఈ పండుగ సీజన్‌ను మరింత అందంగా మార్చుకోండి. సోచ్‌స్టోర్ల వద్ద ఆన్‌లైన్‌లో ఈ అమ్మకాలు ప్రారంభమైయ్యాయి. ఈ సేల్‌లో భాగంగా ఆకర్షణీయ మైన రీతిలో 50శాతం వరకూ రాయితీని విస్తృత శ్రేణిలో చీరలు, సల్వార్ సూట్లు, కుర్తీలు,టునిక్స్ డ్రెస్ మెటిరియల్స్‌పై పొందవచ్చు. సోచ్‌రెడ్ డాట్ సేల్‌లో విభిన్నమైన రంగులలో కాటన్, చందేరీ కుర్తిలు సైతం లభిస్తాయి.



దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యేమదన్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు

## అయ్యప్ప దేవాలయ నిర్మాణ పనుల పరిశీలన

**నర్సాపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలోని నర్సాపూర్ హైద్రాబాద్ ప్రధాన రోడ్డులో గల అడివి ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్పదేవాలయ నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ అశోక్‌గౌడ్ స్వామి తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ దేవాలయ నిర్మాణ పనులు వేగవంతంగా నడిపించాలన్న తదితర సలహాలను, సూచనలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. అంతేగాక ఈ పనులను నాణ్యతగా ఎండేలా నిర్మించాలని ఆయన సూచించారు. ఈ అయ్యప్పఆలయం నిర్మాణం పూర్తి అయితే నర్సాపూర్ పట్టణానికి ఒక కొత్త శోభను సంతరించుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ అశోక్‌గౌడ్ స్వామి తో పాటు కరుణాకర్‌రెడ్డి ,సుధీర్‌రెడ్డి, అయ్యంగారి రమేశ్‌గౌడ్,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

### రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సాపూర్ పట్టణంలోని సంగారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూయు వత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదిరి చూడకుండా స్వయంగా ఏదోఒక ఉపాదిని ఎంచుకొని అభివృద్ధి చెందాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎసన నాయకులు, రెస్టారెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని అవమాన పరిచి దూషించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి



ఎస్ఐ గంగరాజుకు ఫిర్యాదు చేస్తున్న అయ్యప్పస్వాములు

**నర్సాపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

హిందువుల మనోబావాలు దెబ్బతినేలా భైరి నరేశ్ అయ్యప్ప స్వామిని అవమాన పరిచి దూషించిన ఆయన పై కఠిన చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ అయ్యప్ప దేవాలయ సమితీ సభ్యులు శుక్రవారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గంగరాజుకు పిర్యాధు చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూఅయ్యప్ప స్వామి పై అనువ్యాఖ్యలు చేసి మాట్లాడిన భైరి నరేశ్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.మా ఆరాధ్య దైవమైన అయ్యప్ప స్వామిని ఇష్టమొచ్చిన తీరుగా విమర్శించి దూషించినట్లైతే ఊరుకునేది లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు తక్షణమే అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన భైరి నరేశ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతం అయితే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమం లో నర్సాపూర్ అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ అశోక్‌గౌడ్,ప్రసాద్‌స్వామి .అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూసిన నర్సాపూర్ గురుకుల విద్యార్థులు



ప్రతిభ చూసిన నర్సాపూర్ గురుకుల విద్యార్థులు

**నర్సాపూర్,డిసెంబర్ 29,ప్రభాతవార్త:** ఈనెల 29 న హైద్రాబాద్‌లో జరిగిన ఖేల్ ఉత్సవ్ స్పోర్ట్స్ మీట్ లో నర్సాపూర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.ఖేల్ ఉత్సవ్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న అండర్ 15 విద్యార్థులు ఖోఖో మరియు కబడ్డి లో నర్సాపూర్ గురుకుల విద్యార్థులు తమ ప్రతిభను చూపగా ఆ విద్యార్థులు ఖోఖో లో ప్రథమ స్థానంలో నిలువగా అదేవిదంగా కబడ్డిలో ద్వితీయ స్థానంలో గెలుపొంది బహుమతిని అందుకున్నారు. ఈ ప్రతిభ చూసిన విద్యార్థులను గరుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య, వైప్ ప్రిన్సిపాల్ కళ్యాణి, చార్లెస్, సుజాత, పిడి చరణ్, ఉపాధ్యాయుల బృందం ఉపాధ్యాయులు, తదితరులు అబినందించారు.

## నిరంతరం అభ్యాసం-ప్రగతికి సోపానం

### క్లిన్‌క్సీ సొల్యూషన్స్ సీఈవో సతీష్ కుమార్

**పటాన్‌చెరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** అభ్యాసం అనేది జీవితానికి సంబంధించిన నిరంతరం ప్రక్రియ అని, పురోభివృద్ధికి సోపానమని, నేర్చుకోవడం, ఆలోచించడం మానేస్తే జీవితంలో సృజనాత్మకత, జ్ఞానం ఉండవని హైదరాబాద్‌లోకి క్లిన్‌క్సీ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి వేమవరపు సతీష్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో "ఫార్మశీ విద్య తరువాత ఉద్యోగ అవకాశాలు, లక్ష్యాన్ని ఏర్పరచుకోవడం" పై శుక్రవారం ఆయన అతిథ్య ఉపన్యాసం చేశారు. బహుళ జాతి కంపెనీలలో మంచి ఉద్యోగం పొందాలంటే, ముందుగా సాధించాలనే తపన, ఉన్నత లక్ష్యం, నిరంతర అభ్యసం ఉండాలని సతీష్ స్పష్టీకరించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యనభ్యసించి, పరిశోధనలను చేపట్టగలిగే సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. అనుకున్న లక్ష్మాన్ని చేరుకోవడానికి సానుకూల దృక్పథం, కోపాన్ని అధిగమించడం, సమయ పాలనతో పాటు చక్కటి వాక్‌చాతుర్యం, తెలిసిన దానిని చక్కగా వివరించి చెప్పగలగడం, విశ్లేషణా సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, వినయం వంటి నైపుణ్యాలను అవరచుకోవాలన్నారు.ఈ అతిథ్య ఉపన్యాసంలో స్కూల్ ఆఫ్ ఫార్మశీకి చెందిన పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ బంజారా కుంభమేళా

**అల్లాదుర్గం, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

జనవరి నెలలో 25వ తేదీనుండి 30వ తేదీ వరకు అఖిల భారతీయ బంజార కుంభమేళా-2023 నిర్వహించడం జరిగుతుందని, శుక్రవారం నాడు అల్లాదుర్గం ఐబి డాబా బంగ్లా దగ్గర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, స్టీకర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశానికి సుభాష్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర కుంభమేళా రాష్ట్ర కన్వీనర్, రాజూ రాథోడ్, ఉమ్మడి మెదక్ జిల్లా సంయోజకులు మాట్లాడుతూ మన బంజారా సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజన చూపిన మార్గంలో జీవించాలని మాట్లాడడం జరిగింది. ఈ గోద్రీ సమావేశానికి ప్రతి తాండ నుండి నాయక్ కార్ భారీలు, పూజరీలు, సర్పంచ్‌లు, తాండలోని ప్రతిష్టిత వ్యక్తులు రావాలని వారు పిలునునిచ్చారు. ఈ సమావేశంలో ఐడి తాండ సర్పంచ్ రంజిత్, గోల్లకుంట తాండ సర్పంచ్ శివరం, ముప్పారం తాండ సర్పంచ్ సుభాష్, తుకారం నాయక్, బంజారా భేరి మోహన్, పూజారి హన్మ్యా, సూర్యశ్రీ, రాం సోపాన్, రాములు, తాండల నుండి నాయక్‌లు, కార్ భారీలు పాల్గొన్నారు.

### భైరి నరేష్‌ను అరెస్ట్ చేయాలి

**హత్నూర, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** హిందూ దైవంపై, అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన నాస్తికవాదం అధ్యక్షులు భైరి నరేష్ ను అరెస్టు చేసి, పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని దౌల్తాబాద్ ఆటో స్టాండ్ నుండి తెలంగాణ తల్లి చౌరస్తా విగ్రహం వరకు అయ్యప్ప స్వాములు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ రాస్తారోకో చేయడం జరిగింది. అనంతరం భైరి నరేష్ ను దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.



డాక్టర్ మాజీద్‌కు ఘనంగా వీడ్కోలు పలుకుతున్న వైద్య సిబ్బంది

## పిహెచ్‌సి డాక్టర్ మాజీద్‌కు ఘనంగా వీడ్కోలు

**ఝరాసంగం, డిసెంబరు 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా విధులు నిర్వహించి మండల ప్రజల ఆధారాభిమానాలు అందుకున్న డాక్టర్ మాజీద్‌కు ఆస్పత్రి వైద్య బృందం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఆస్పత్రిలో 2018 సంవత్సరం నుంచి డాక్టర్‌గా సేవలు అందించి హైద్రాబాద్‌లోని నోలోఫర్ ఆస్పత్రికి ఆర్ఎం ఓగా బదిలీపై వెళుతున్న డాక్టర్ మాజీద్ సేవలను ఈ సందర్భంగా కొనియా డారు. పేదల డాక్టర్‌గా పేరుగాంచిన మాజీద్ సేవలను వైద్య బృందంతో పాటు మండల ప్రజలు కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్‌లు గోపి ఆరీష్ మధులత, మేదపల్లి సర్పంచ్ పరమేశ్వర్, అధికారులు పోచయ్య, రత్నయ్య, నిర్మల, శారద, నాయకులు పెద్ద గొల్ల నారాయణ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు వైద్య సిబ్బంది, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శమరిమలకు అయ్యప్పదీక్షాపరులు



శమరిమలకు పయనమైన అయ్యప్ప స్వామి దీక్షాపరుల దృశ్యం

**ఝరాసంగం, డిసెంబరు 30, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అయ్యప్పస్వామి దీక్షాపరులు శుక్రవారం అయ్యప్ప కొలువున్న శబరిమలకు పయనమయ్యారు. గురుస్వామి సంగన్న స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షాపరులు జగన్ స్వామి, నరేష్‌స్వామి, అంజిరెడ్డి స్వామి తదితరులను భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వాములు ఆశీర్వచనాలు అందుకుని శమరికి పయనమయ్యారు. ధనసిరి మఠాధిపతి శివాచార్యులు స్వామి అయ్యప్ప దీక్షాపరులను భక్తి శ్రద్ధలతో సన్మానించారు.

## కుర్తివాడ విద్యార్థుల మాక్ పోలింగ్



కుర్తివాడ విద్యార్థులు మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

**పాపన్నపేట, డిసెంబరు 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలోని ఉన్నత పాఠవాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు సాంఘీక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయురాలు భూలిబాయి ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పోలింగ్‌లో ఎన్నికల్లో అభ్యర్థులు నామినేషన్ వేసే విధానం, ఎన్నికల నియమాలను ఎలా పాటించేది, ఓటింగ్ కొనసాగే తీరు, ఓటర్లు పాటించాల్సిన పద్దతులు, ఓట్ల లెక్కింపు అనే అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శివలింగాగౌడ్, శివకుమార్, నాగ భూషణం, నరేందర్, వెంకటేశం, స్వరూప రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## భైరి నరేష్‌పై పిడి యాక్ట్ నమోదు చేయాలి

### -ఎస్‌కి ఫిర్యాదు చేసిన అయ్యప్పస్వామి దీక్షాపరులు



జహీరాబాద్ ఠాణాలో భైరి నరేష్‌పై ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** హిందూ దేవుళ్లపై అనుచిత వాఖ్యలు చేసిన భైరి నరేష్‌పై పిడి యాక్ట నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అయ్యప్పస్వామి దీక్షాపరులు పట్టణ ఠాణాలో ఎస్ఐ కె శ్రీకాంత్‌కు వినతి పత్రం అందచేశారు. పట్టణ శివారులోని పస్తాపూర్‌లో అయ్యప్పస్వామి దేవాలయం నుంచి అయ్యప్పస్వామి దీక్షాపరులు పోలీసు ఠాణా వరకు ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు చేశారు. అయ్యప్ప జననంపై అనుచిత వాఖ్యలు చేసిన భైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని, నరేష్‌కు విధించిన శిక్షతో మారో మారు అనుచిత వాఖ్యలు చేసేందుకు జంకేలా ఉండాలన్నారు. భైరి నరేష్‌ను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమం లో అయ్యప్పస్వామి దీక్షాపరులు, హిందు సంఘాల నాయకులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

### బీరప్ప ఆలయ స్థలం కోసం సముచితంగా సహకరిస్తాం : ఎమ్మెల్యే

**కంగ్టి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** కంగ్టి గ్రామంలో బీరప్ప ఆలయ స్థలం విషయమై ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కురుమ,యాదవ సంఘం నాయకులతో కలిసి శుక్రవారం నాడు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సారధ్యంలో మన నియోజకవర్గంలో కురుమ, యాదవులకు గ్రామంలో కమ్యూనిటీ హాళ్లు నిర్మించడం జరిగిందన్నారు. ఆలయ స్థలం విషయంలో వారికి సముచితంగా సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి, నాయకులు కృష్ణ ముదిరాజ్, బసన్న, కురుమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్, కురు మ సంఘం ఉపాధ్యాక్షులు మల్‌గొండ, కార్యదర్శి లోండే నర్సింలు, వివిధ మండలాల కురుమ సంఘం అధ్యక్షులు, సభ్యులు, సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మేకల దొంగలను పట్టుకున్న పోలీసులు

### ఏడుగురు నిందితుల రిమాండ్ : డీఎస్పీ భీమ్‌రెడ్డి

**పటాన్‌చెరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** పోలీసులమని చెప్పి మేకలను దొంగలించిన వ్యక్తులను పటాన్‌చెరు పోలీసుల శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్‌చెరు డీఎస్పీ భీమ్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. పటాన్‌చెరు మండలం రుద్రారం పరిధిలోని పరివార్ దాబా వద్ద ఈ నెల 26వ తేదీన 246 మేకలను హైదరాబాద్ నగరానికి చెందిన షేక్ పజిల్, షేక్ అమన్ పజిల్, సయ్యద్ నదీమ్ రెహమాన్, మధుసూదన్‌రెడ్డి, సచిన్, అశోక్, సురేష్, జంగయ్య అనే వ్యక్తులు పోలీసులమని చెప్పి మేకలను దొంగిలించారు. ఈ సంఘటనలో దొంగతనానికి పాల్పడ్డ వారి వద్ద నుంచి ఐదు లక్షల నగదుతో పాటు 82 మేకలు ఒక కారు రెండు ద్విచక్ర వాహనాలు నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్‌రెడ్డి, క్రైమ్ సీఐ బీసన్న, ఎస్ఐలు ప్రసాద్ రావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**జహీరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** జహీరాబాద్ పద్మశాలి సంఘం 2023 సంవత్సర నూతన క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. పట్టణంలోని పద్మశాలి సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను పట్టణంలోని ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్, జహీరాబాద్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఎడిఏ) భిక్షపతి, కొటక్ మహీంద్రా బ్యాంక్ మేనేజర్ నర్సిములు, వ్యవసాయ కమిటి కార్యదర్శి అనిత్ బాబు, కపిల్ చిట్‌ఫండ్ మేనేజరన నాదం పాండులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పద్మాశాలిలకు సహాయ సహకారలు అందిస్తామని ఈ సందర్బంగా ప్రకటించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, ప్రధాన కార్యదర్శి కర్ధాస్ మనోహర్, కోశాధికారి గడ్డం నాందేవ్, ఉపాధ్యక్షులు పద్మ రమేష్ బాబు, కనుకుంట్ల నర్సింలు, ఒగ్గు విఠల్, కార్యవర్గ సభ్యులు బండారి సుధీర్, గంజి కృష్ణ, బండారి సుదర్శన్, దోమల పండరి, కోస్గి ప్రభు, కొండ శివరాజన, పెగడ శ్రీనివాస్, జెట్ల శివకుమార్, గద్దె వెంకటేశం, గూడ జగన్,గంజోటి విజయ్, మరెల్లి వెంకటయ్య, సగ్గం విజయ్,అప్పం శ్రీనివాస్, సగ్గం శ్రీనివాస్, గుండ్ల మల్లయ్య పాల్గొన్నారు.

### న్యాల్‌కల్‌లో భైరి నరేష్ దిష్టిబొమ్మ దహనం



నరేష్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖలు చేసి హిందువుల మనోభావాలు దెబ్బతినేలా అనుచిత వాఖ్యలు చేసిన భైరి నరేష్ దిష్టిబొమ్మను మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో శుక్రవారం దహనం చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో అవసరం లేకున్నా హిందువులు ఆరాధించే స్వామి శరణమ్ అయ్యప్ప జననంపై అనుచిత వాఖ్యలు చేస్తూ ప్రసంగించడం తగదని హిందు సంఘాల నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో హిందూ సంఘాల యువకులు భైరి నరేష్ దిష్టి బొమ్మను ఊరేగిస్తూ బస్టాండ్ పరిసరాల్లో దహనం చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్థించిన, ప్రసంగాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల హిందు సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

### సంగారెడ్డిలో నిరసన ర్యాలీ, రాస్తారోకో



**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** అయ్యప్ప స్వామిపై ఓయు విద్యార్థి నాస్తికవాదం అధ్యక్షులు భైరి నరేష్ అసభ్యకర వ్యాఖ్యలు చేసినందుకు సంగారెడ్డి పట్టణంలో అయ్యప్ప స్వామి భక్తులు, బిజెపి, విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్థానిక శ్రీ నవరత్నాల దేవస్తానం నుంచి సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. అనంతరం పట్టణ సిఐ శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సంగారెడ్డి పట్టణ గురుస్వామి జయప్రకాష్, శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్, అధ్యక్షులు రాము, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వరావు దేశ్‌పాండే, కన్వీనర్ రాములు, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, కౌన్సిలర్ మందుల నాగరాజు, గురుస్వాములు పరమేశ్వర్ గౌడ్, సత్యనారయణ, లక్ష్మణ్ గౌడ్, గోపాల్, పాండువర్మ, బాబ్జ్యా, వినయ్ గౌడ్, గోపాల్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

### కంగ్టిలో..

**కంగ్టి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** హిందూ మతంపై, హిందూ దేవతలపై, అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ, హిందువుల మనోభావాలు దెబ్బతీసిన ఓయు విద్యార్థి నాస్తికవాదం అధ్యక్షులు భైరి నరేష్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ కంగ్టి మండల అయ్యప్ప స్వాములు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గురుస్వామి పరుశురాం, రాములు స్వామి, నరేందర్ స్వామి, మహేష్ స్వామి,నరసింహా స్వామి, సాయి గౌడ్, రాజుమీలు పాల్గొన్నారు.

## యజ్ఞంలా పనిచేయాలి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ శరత్, ప్రక్కన అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** జిల్లాలో పదవ తరగతిలో వంద శాతం ఫలితాల సాధనకు యజ్ఞంలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులను కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదన్నారు. మన సొంత బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచిస్తామో అదే విధంగా విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో జిల్లాలో వంద శాతం రిజల్ట్స్ రావాలంటే అందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. పదవ తరగతి ఫలిలతాల్లో రాష్ట్రంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపడంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుదలు, అందరూ భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్షల ప్రాధాన్యత, హాజరు తదితర విషయాలను వివరించాలని, వారి సహకారంతో అనుకున్న ఫలితాలు లభిస్తాయన్నారు. తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు తీసుకొని ఎప్పటికప్పుడు ఎంఈఓ కార్యాలయానికి పంపాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల వరకు అనవసరమున్న చోట సబ్జెక్టు టీచర్లను ఎవరినైనా తీసుకోవడానికి హెడ్ మాస్టర్లకు అనుమతినిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయిస్తున్నామని, అవసరమైన సహకారాన్ని వారు అందిస్తారని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు పిల్లలకు స్నాక్స్ ఇవ్వడానికి పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. అందరి భాగస్వామ్యంతో టీంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ మేరకు పనిచేస్తామని, జిల్లాకు మంచి ఫలితాలు తీసుకువస్తామని కలెక్టర్కు హామీ ఇచ్చారు. ఇచ్చే స్టడీ మెటీయరల్ ఇన్ టైంలో ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.